ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఎప్పుడొచ్చేను?

- ఈ నెల 30న రాష్ట్రానికి బృందం
- ఈ సారైనా తుది నివేదిక ఇచ్చేనా?
- తొలుత రిపోర్ట్ కోసం 4నెలల గడువు
- ఏడాదిగా తప్పని ఎదురుచూపులు
- డిసెంబర్‌లో ఇస్తామని గతంలో ప్రకటన
- ఫిబ్రవరిలోనే కేంద్రానికి చేరిన రిపోర్టు!
- 4నెలలైనా రాష్ట్రానికి అందివ్వని వైనం
- మరోవైపు మార్గదర్శకాల పేర మేడిగడ్డ పునరుద్ధరణ చర్యలు చేపట్టని ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు, తీసుకోవాల్సిన నివారణ చర్యల కోసం సిఫారసు చేసేందుకు ఏర్పాటైన ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) తుది నివేదికను ఇవ్వడంలో కాలయాపన చేస్తున్నది. ప్రాజెక్టు పునరుద్ధరణ చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏ నివేదికను సాకుగా చూపుతున్నది. దీంతో ఏడాదిన్నర గడిచినా పునరుద్ధరణపై ప్రభుత్వం దృష్టి సారించడమే లేదు. తుది నివేదిక ఎప్పుడు వచ్చేది తెలియని పరిస్థితి నెలకొన్నది. బరాజ్ ఘటన జరిగిన వెంటనే ఆగమేఘాలపై వచ్చి కేవలం రెండు రోజుల్లోనే ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా మధ్యంతర నివేదికన ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ బృందం.. తుది నివేదికను మాత్రం ఇప్పటికీ ఇవ్వలేదు. అదిగో, ఇదిగో అంటూ గడువును మీరుతున్నది తప్ప నివేదికను మాత్రం ఇవ్వడం లేదు. వాస్తవంగా నివేదికను గత ఫిబ్రవరిలోనే కేంద్ర జలశక్తి శాఖకు సమర్పించిందని తెలుస్తున్నది. రాష్ట్రానికి మాత్రం ఇప్పటికీ పంపించకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ఈ నెల 30న ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్ హైదరాబాద్ రానున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారైనా బరాజ్‌కు సంబంధించిన తుది నివేదికను ఇస్తారా? అనే చర్చ సాగుతున్నది. ప్రభుత్వమైనా చొరవ చూపి తుది నివేదిక ఇవ్వాలంటూ నిలదీయాలని రాష్ట్ర సాగునీటిరంగ నిపుణులు కోరుతున్నారు.

ఏడాదిగా ఎదురుచూపులు

మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్ 7వ బ్లాక్‌లోని 20వ పిల్లర్ కుంగుబాటు, అన్నారం (పార్వతీ), సుందిళ్ల (సరస్వతీ) బరాజ్‌ల్లో సీపీజీలపై సాంకేతిక అధ్యయనం చేసి, తదుపరి చేపట్టాల్సిన పునరుద్ధరణ పనులను, తీసుకోవాల్సిన నివారణ చర్యలను సిఫారసు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ)కి విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో నిరుడు మార్చిలో ఎన్‌డీఎస్‌ఏ ప్రత్యేక నిపుణుల కమిటీని నియమించింది. 4 నెలల్లో నివేదికను అందజేయాలని ఆనాడే ఆదేశించింది. అదే ఏడాది మార్చి 6,7,8,9 తేదీల్లో, ఆ తర్వాత 20,21,22 తేదీల్లో కమిటీ రాష్ట్రంలో పర్యటించింది. స్వయంగా వెళ్లి 3వ బరాజ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. నిర్మాణ ఏజెన్సీలతో, అందులో భాగస్వాములైన అధికారులతోనూ బృందం భేటీ అయి వివరాలను సేకరించింది. అనంతరం మధ్యంతర మార్గదర్శకాలను జారీచేసింది. సాంకేతిక సమాచారం, పరీక్షల రిపోర్టులను పరిశీలించి తుది నివేదికను గతేడాది డిసెంబర్‌లోగానే సమర్పిస్తామని వెల్లడించింది. అయినా అందు బాటులో ఉన్న అరకొర సమాచారంతోనే అయ్యర్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ మేడిగడ్డ తుది నివేదికను ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్‌కు గత ఫిబ్రవరిలో అందజేసినట్టు ఢిల్లీ వర్గాలు తెలిపాయి. ఆ నివేదికను సీడబ్ల్యూసీ పరిశీలనకు కేంద్ర జలశక్తి శాఖ పంపినట్టు తెలుస్తున్నది. దాదాపు రెండు నెలలు గడిచినా ఇప్పటికీ రాష్ట్ర ఇరిగేషన్ శాఖకు మాత్రం తుది నివేదికను పంపలేదు. మేడిగడ్డ బ్యారేజీ తుది నివేదికను తెప్పించుకోవడంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని సాగునీటిరంగ నిపుణులు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడైనా మేడిగడ్డ బరాజ్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం పట్టుబట్టాలని అధికారులు సైతం చెప్తున్నారు.

కాంట్రాక్ట్ టీచర్లకు వేతనాల్లేవ్!

- 2008-డీఎస్సీ టీచర్లకు వింత పరిస్థితి
- రెండు నెలల జీతాలే ఇవ్వని విద్యాశాఖ
- 23తో ముగియనున్న కాంట్రాక్ట్ గడువు

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): వారంతా సర్కారు తప్పిదాలకు బాధితులు. అయినా అలుపెరగని పోరాటం చేశారు. సర్కారు కొలువులు సాధించాలని తహతహలాడారు. ఈ ప్రక్రియలో కోర్టుకెక్కారు. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. ఎట్టకేలకు కష్టపడి కాంట్రాక్ట్ టీచర్ కొలువునైతే సంపాదించారు. ఇలా డీఎస్సీ-2008లో నష్టపోయిన అభ్యర్థులకు సర్కారు కాంట్రాక్ట్ టీచర్లుగా అవకాశం కల్పించింది. ఇలా రాష్ట్రంలోని 1,389 మందిని సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీలు)గా నియమించింది. పాఠశాలల్లో పోస్టింగ్‌లు కూడా ఇచ్చింది. నెలకు రూ.31,040 వేతనంగా ఖరారు చేసింది. ఫిబ్రవరిలో వీరికి పోస్టింగ్ ఇచ్చారు. మార్చి 1న వేతనం అందలేదు. ఏప్రిల్ 1న కూడా ఇవ్వలేదు. ఇప్పుడు మే1న వేతనం అందడం కష్టంగానే కనిపిస్తున్నది. అయితే వీరికింకా ఎంప్లాయ్ ఐడీలు ఇవ్వలేదు. జీతాల డ్రాయింగ్ ఆఫీసర్ ఎవరో స్పష్టత లేదు. వేతనాలు జమచేసేందుకు బ్యాంక్ ఖాతా నంబర్ తీసుకోలేదు. పాన్‌కార్డులు అడగనేలేదు. ఉద్యోగం కోసం ఏండ్లకేండ్లు నిరీక్షించినట్టే, ఇప్పుడు వేతనాల కోసం మళ్లీ నెలల తరబడి నిరీక్షించాల్సి రావడంపై వారంతా కుమిలిపోతున్నారు. కొందరు బస్సు చార్జీలకు డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్నారు. వీరి నియామక సమయంలో ఏటా ఏప్రిల్ 23న తొలగించి, మళ్లీ జూన్ 12న తిరిగి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగంలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఏప్రిల్ 23న వీరిని ఉద్యోగాల నుంచి తొలగించాల్సి ఉన్నది. దీంతో వీరంతా నిరుద్యోగులైపోనున్నారు. ఇదే విషయంపై కొందరు కాంట్రాక్ట్ టీచర్లు ఇటీవలే ఓ ఉన్నతాధికారిని కలసి, తమ గోడు వెళ్లబోసుకోగా 'ఉద్యోగం ఇచ్చిన మాకు జీతాలు ఇవ్వడం తెలియదా? అంటూ కసురుకోవడం కొసమెరుపు.

సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం

రాష్ట్ర అగ్నిమాపక, డిజాస్టర్ రెస్పాన్స్ డైరెక్టర్ నాగిరెడ్డి పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించి.. సురక్షిత భారతాన్ని నిర్మిద్దామని తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక, డిజాస్టర్ రెస్పాన్స్ డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి పిలుపునిచ్చారు. 2025 అగ్నిమాపక సేవావారం సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు సంభవిస్తే చేపట్టాల్సిన నివారణ చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 14న అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణతో మొదలై.. ఆదివారం నెక్లెస్‌రోడ్డులో 5కే రన్‌తో ముగిశాయని తెలిపారు.

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల

లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్
ఎఎంబి సినిమాస్ ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	మంత్రామాల్ - అత్తాపూర్	సినీ స్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె - బంజారాహిల్స్	సుధ - శాలిబండ	ఎం.జె.ఆర్ - నారపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	టీఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	జిపిఆర్ - కూకట్‌పల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఐనాక్స్ - బంజారాహిల్స్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి	జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	ఏషియన్‌రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎం.పి.మాల్ - కాచిగూడ	పీవీఆర్ - కొంపల్లి
పీవీఆర్ - ఎర్రమంజిల్	సత్వనెక్లెస్ మాల్ - కూడిగూడ	టివోలి - సికింద్రాబాద్
పీవీఆర్ - మూసారంబాగ్	అశోక ఎ/సి - వై.జంక్షన్	శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ప్రెస్టేజ్ ప్లైమ్ - గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
ఐకాన్ - హైటెక్ సిటీ	మీరజ్ సినిమాస్ - ఐడిఏల్	షా కాంప్లెక్స్ - చింతల్
ATRIUM మాల్ -గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - చందానగర్	మూవీటైమ్ ప్లైమాల్ - సనత్‌నగర్
PRISM మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీమార్ట్ - ఆర్.సి.పురం
CCPL - మల్కాజ్‌గిరి	ఎఎంఆర్ - మౌలాలి	జెపి ఎ/సి - చందానగర్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్	ఎంక్యూబ్ - అత్తాపూర్	
	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్	
	ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి	

BLOCK BUSTER నేడే చూడండి

సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	SVC లక్ష్మీ/ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00	SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.15 AM 6.15 PM	సాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.30 AM 6.30 PM
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.30,2.35,8.10,10.45	సుధ ఎ/సి - శాలిబండ 11.00,2.05,8.05,11.10	సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,4.40,7.35,10.30
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ 10.40,1.40,7.55,11.00	పీఎన్ఆర్ - కొంపల్లి 10.30,1.35,4.40,7.45,10.50	ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25,4.25,7.30,10.35	ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40,1.45,5.10,7.45,10.40	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30	ఐనాక్స్ జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.15,4.20,7.40,10.40	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.40,4.457.50,10.55
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,4.20,7.25,10.30	ఐనాక్స్ ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00,2.00,7.45,10.40	ఏషియన్‌రాధిక - కాప్రా 10.35,1.45,4.40,7.40,10.40
పీవీఆర్ సరలేరియా - పంజాగుట్ట 10.20,1.25,5.25,7.35,10.20	ఐనాక్స్ సత్వనెక్లెస్ మాల్ - కూడిగూడ 11.00,2.10,4.00,7.35,10.40	పీవీఆర్ పీవీఆర్ - కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.30
పీవీఆర్ పీవీఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.15,4.20,7.25,10.30	ఐనాక్స్ అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50	టివోలి టివోలి - సికింద్రాబాద్ 10.50,1.40,4.40,7.40,10.40
పీవీఆర్ పీవీఆర్ - మూసారంబాగ్ 10.20,1.20,4.10,7.25,10.30	మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 11.10,1.25,4.30,7.25,10.30	శివగంగ శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15PM
పీవీఆర్ ప్రెస్టేజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 10.10,1.15,7.15,10.20	మీరజ్ సినిమాస్ - ఐడిఏల్ 11.10,1.25,4.30,7.25,10.30	లక్ష్మీకళ - మూసాపేట్ 2.45, 9.40 PM
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 10.40,1.45,7.50,10.55	మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.10,1.25,4.30,7.25,10.30	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.30,4.30,7.30,10.30
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.30,1.35,.7.35,10.40	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.00,5.00,8.00,11.00	షా షా కాంప్లెక్స్ - చింతల్ 11.30,2.45,6.00,9.45
పీవీఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి 11.10,1.25,7.25,10.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	మూవీటైమ్ ప్లైమాల్ - సనత్‌నగర్ 1.50, 9.45 PM
సినీపోలిస్ లులు మాల్ - కూకట్‌పల్లి 11.30,2.40,8.10,11.20	ఎఎంఆర్ ఎఎంఆర్ - మౌలాలి 11.00,2.00,5.00,8.00,11.00	మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,4.30,5.00,8.00
సినీపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.35,7.55,11.00	ఎంక్యూబ్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.50,1.40,4.35,7.30,10.20	సినీమార్ట్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.30,7.30,10.25
సినీపోలిస్ డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.30,1.35,4.40,7.45,10.50	ఎఎఎ ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.45,1.45,4.40,7.35,10.30	జెపి ఎ/సి - చందానగర్ 10.30,1.25,4.25,7.20,10.20
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	ఎఎంబి ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.35,1.25,4.25,7.15,10.35	మైథ్రి థియేటర్ జగదాంబ - ఘట్‌కేసర్ 2.30, 9.30 PM
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ ఎ/సి - హాలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణదేవాలయ కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	ఏషియన్ స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
మైథ్రి థియేటర్ విమల్ ఎ/సి - బాలానగర్ 11.30 AM 6.50 PM	శ్రీసాయిపూజ ఎ/సి - సూరారం 2.30, 9.30 PM	సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
ముక్తా పెన్నేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.15,6.00,9.30	భువనం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	లక్ష్మీ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	(హిందీ వెర్షన్)
తాట్కూలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	హుష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	కుమార్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00	బిఆర్‌హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	

విజయవంతమైన 2వ వారం

దేవి 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 6.00,9.15 PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్ ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.55,6.30,11.15 PM	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.40PM	మీరజ్ మీరజ్ - ఐడిఏల్ 2.15PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30, 8.05 PM	PVR PRISM మాల్-గచ్చిబౌలి 1.25PM	మీరజ్ మీరజ్ - చందానగర్ 10.35PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.05PM	సినీపోలిస్ లులు మాల్ - కూకట్‌పల్లి 2.20PM	రాఘవేంద్ర-మల్కాజ్‌గిరి 5.15PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 4.55PM	సినీపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి 5.20PM	ఎఎంఆర్ ఎఎంఆర్ - మౌలాలి 8.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30PM	సినీపోలిస్ డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 8.20PM	ఎఎఎ ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 1.15PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.55PM	సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 5.15PM	ఎఎంబి ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 7.30PM
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 10.15PM	సినీపోలిస్ టిఎన్ఆర్ - కొంపల్లి 5.00, 11.15 PM	ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 7.45PM
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 4.55PM	INOX ఐనాక్స్-బంజారాహిల్స్ 2.30PM	జిపిఆర్ జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15 AM 4.15 PM
PVR ప్రెస్టేజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 1.25,7.25 PM	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.50PM	అపర్ణ అపర్ణ - నల్లగండ్ల 10.30PM
PVR ఐకాన్-హైటెక్ సిటీ 7.35PM	INOX ఎం.పి.మాల్-కాచిగూడ 5.10PM	మల్టీప్లెక్స్ మల్టీప్లెక్స్ - ఎల్‌బినగర్ 7.30PM
	INOX సత్వనెక్లెస్ మాల్ - కూడిగూడ 1.10PM	మూవీటైమ్ ప్లైమాల్-సనత్‌నగర్ 7.30PM
	INOX అశోక - వై.జంక్షన్ 5.00PM	మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.15PM
	మీరజ్ మీరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 2.00PM	లక్ష్మీకళా-మూసాపేట 6.30PM

ప్రతి ఐదుగురిలో ఒకరికి 'డీ' విటమిన్ లోపం

- కాలుష్యం, ఆధునిక జీవనశైలి కారణం
- తాజా నివేదికలో ఐసీఆర్‌ఐఈఆర్ వెల్లడి
- రోజూ 20 నిమిషాలు సూర్యకాంతిలో ఉండాలని సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): దేశంలోని ప్రతి ఐదుగురిలో ఒకరు (49 కోట్ల మంది) 'డీ' విటమిన్ లోపంతో బాధపడుతున్నట్టు ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకానమిక్ రిసెర్చ్ (ఐసీఆర్‌ఐఈఆర్) వెల్లడించింది. వారిలో దాదాపు 30% మంది పిల్లలు, యుక్తవయస్కులు ఉన్నట్టు పేర్కొన్నది. పురుషుల కంటే మహిళల్లో 'డీ' విటమిన్ లోపం ఎక్కువగా ఉన్నట్టు స్పష్టంచేసింది. పట్టణాల్లో నివసించే మహిళల్లో 80% మంది విటమిన్ 'డీ' లోపంతో బాధపడుతున్నారని పేర్కొంది.

'డీ' విటమిన్ లోపానికి కారణాలు

దేశంలో ఏడాది పొడవునా తగినంత సూర్యరశ్మి ఉన్నప్పటికీ కాలుష్యం పెరుగుదల, పట్టణీకరణ, ఆధునిక జీవనశైలి 'డీ' విటమిన్ లోపానికి దారితీస్తున్నట్టు ఐసీఆర్‌ఐఈఆర్ వెల్లడించింది. సూర్యుడి నుంచి వెలువడే అతినీల లోహిత బీ (యూవీబీ) రేడియేషన్ 'డీ' విటమిన్‌ను పొందేందుకు దోహదం చేస్తుందని, నగరాల్లో పెరిగిన వాయు కాలుష్యం ఆ రేడియేషన్‌కు అడ్డుపడి చర్మాన్ని తాకకుండా నిరోధిస్తుండటం ప్రజల్లో 'డీ' విటమిన్ లోపం పెరుగుదలకు ప్రధాన కారణమని వివరించింది. ఔట్‌డోర్ యాక్టివిటీస్ తగ్గడం 'డీ' విటమిన్ లోపానికి మరో కారణమని పేర్కొన్నది. దీన్ని నివారించాలంటే రోజూ కనీసం 20నిమిషాలు సూర్యకాంతిలో ఉండాలని స్పష్టంచేసింది. స్వీయ మందుల వాడకానికి దూరంగా ఉండాలని, 'డీ' విటమిన్ సప్లిమెంట్లను వైద్యుడి సలహా మేరకు తీసుకోవాలని సూచించింది.

సమస్యలు ఇవీ..

'డీ' విటమిన్ లోపం నడుము నొప్పికి, ఎముకల్లో పగుళ్ల (ఫ్రాక్చర్స్)కు దారితీస్తుంది. ఈ సమస్యపై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆర్థోపెడిక్ విభాగం 2019-21లో రెండు కీలక ర్యాండమైజ్డ్ కంట్రోల్డ్ ట్రయల్స్ (ఆర్సీటీ) అధ్యయనాలను నిర్వహించింది. వాటి వివరాలు 'జర్నల్ ఆఫ్ క్లినికల్ ఆర్థోపెడిక్స్ అండ్ ట్రామా'లో ప్రచురితమయ్యాయి.

అంగన్‌వాడీల భర్తీ ఎప్పుడో!

- 14 వేల పోస్టుల భర్తీపై సర్కార్ హామీ
- మహిళా దినోత్సవమే హద్దు అని ప్రకటన
- ఎస్సీ వర్గీకరణ సాకుతో నేటివరకు వాయిదా
- కొలిక్కి వచ్చినా ముందుకు పడని అడుగులు

హైదరాబాద్, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ): 'త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 14 వేలకుపైగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టులను భర్తీ చేస్తాం. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంరోజే నియామక ప్రక్రియను మొదలు పెడతాం. సాధ్యమైంత తొందరలో పారదర్శకంగా నియామకాలు పూర్తిచేస్తాం' ఇది గత ఫిబ్రవరి 24న మంచిర్యాల కాంగ్రెస్ సభలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేసిన ప్రకటన. కానీ, మార్చి 8న ఆమె మాటలు కార్యరూపం దాల్చలేదు. ఖాళీలను గుర్తించి నోటిఫై చేసిన సర్కారు ఇందుకు సం బంధించిన మార్గదర్శకాలను రూపొందించనే లేదు. ఎస్సీ వర్గీకరణను సాకుగా చూపుతూ నేటి వరకూ ఆ ప్రక్రియనే మొదలు పెట్టలేదు. రాష్ట్రంలోని 34,800 అంగన్‌వాడీ కేంద్రాల్లో 14, 277 టీచర్లు, ఆయాల పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా ముందుకు కదలడమే లేదు. ప్రభుత్వం సాకులు చెప్తున్నదని అంగన్‌వాడీ యూనియన్ల నాయకులు ఆరోపిస్తున్నారు. ఖాళీల భర్తీలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదంటున్నారు.

అంగన్‌వాడీల్లో పెరిగిన పని భారం

రాష్ట్రవ్యాప్తంగా 34,800 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల్లో సుమారు 70వేల మంది అంగన్‌వాడీలు, ఆయాలు ఉండాలి. కానీ 14 వేల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. దీంతో అటు టీచర్లు, హెల్పర్లపై పనిభారం పెరిగింది. కొన్ని కేంద్రాల్లో టీచర్లు, మరికొన్ని చోట్ల ఆయాలు ఒక్కొక్కరి చొప్పున విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో బాలల ఆలనాపాలన చూస్తూ, వారికి అక్షరాలు నేర్పిస్తూ, మరోవైపు తల్లులు, బాలింతలకు పౌష్టికాహారం సరఫరా చేయడం తలకు మించిన భారమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీల భర్తీపై మంత్రులు, ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు.

నిరుద్యోగుల ఎదురుచూపులు

పెద్దసంఖ్యలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పోస్టులు భర్తీచేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామీణ నిరుద్యోగ మహిళలు మురిసిపోయారు. సుమారు రెండు నెలల నుంచి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై తాత్సారం చేస్తుండటంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. ఎస్సీ వర్గీకరణ సమస్య సమసిపోయినందున వెంటనే నియామక ప్రక్రియను మొదలుపెట్టాలని కోరుతున్నారు.

మాటలకే సర్కార్ పరిమితం

ఈ ప్రభుత్వం మాటలకే పరితమవుతున్నది తప్ప ఆచరణలో విఫలమవుతున్నది. అంగన్‌వాడీ టీచర్లు, ఆయా పోస్టులను భర్తీచేస్తామని ప్రభుత్వం అనేకమార్లు చెప్పింది. మినీ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చింది. 12 నెలలుగా వారికి పెరిగిన వేతనాలు ఇవ్వడమే లేదు. అటు సర్వే, డాటా ఎంట్రీ సహా ఎన్నో బాధ్యతలను అప్పగిస్తున్నారు. పోస్టుల భర్తీలో ఆలస్యం చేస్తుండటంతో ఉన్న టీచర్లు, హెల్పర్లు పనిభారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– సునీత, రాష్ట్ర అధ్యక్షురాలు,
అంగన్‌వాడీ టీచర్స్ య